# వలిచి

అహోబలరావు, ఇంటికి వచ్చే టైమయింది. సు... డ్రెస్సింగ్ టేబుల్ ము... కూర్చుని కనుబొమలు దిద్దుకుంటోంది.

ఆమె ఏకాగ్రతని ... హాల్లో టెలిఫోన్ మోగింది...

''హలో మిసెస్ అహోబలరావ్ ...

''హేమంత్ కుమార్ దిస్ సైడ్...

''ఏ హేమంత్ కుమార్?!'' ఆమె ... మొదలైంది.

''కాలేజీ రోజుల్లో నీకు తొలి ముద్దు అపురూ... చూపించిన హేమంత్ కుమార్. నీ మాజీ ప్ర...డిని''

మేనిక్యూర్ చేసుకున్న గోర్లు అరచేతుల్లో గుచ్చుకుని రెండు బొట్లు రక్తం కారింది. ఆ బాధకన్నా సునందలో భయం అధికమైంది.



''నీ భర్తను మాశాను. రియల్లీ స్మార్ట్!''

''హేమంత్ ప్లీజ్! మా జీవితం ఎంతో సజావుగా సాగిపోతోంది. ఈ సమయంలో డిస్టర్బ్ చేయకు. త్వరగా పెళ్ళిచేసుకుని సెటిల్ అయిపో. ఐ విష్ యూ ఎ హేపీ మేరీడ్ లైఫ్...''

బజర్ మోగింది.

''మావారు వచ్చేశారు. ఫోన్ పెట్టేయి''

''మీ ఇద్దరినీ పర్సనల్‌గా కలుస్తాను త్వరలో''

ఫోన్ పెట్టేసాక కూడా సునంద షాక్ నుండి తేరుకోలేదు. బీపీ పేషెంట్ వేగంగా మెట్లెక్కినట్లు రొప్పుతోంది. (హాగిరిస్తోంది.)

లోపలకి వస్తూనే మార్పుని గమనించాడు అహోబల రావు.

''వంట్లో బాలేదా?''

''అదేం కాదు. కాఫీ తాగుతూండండి. నిమిషంలో రెడీ అయిపోతాను''

అతడిని గట్టిగా కౌగిలించుకుని బుగ్గకి ఉచితంగా ప్రసాదించిన ముద్దులో రోజూటి ఉద్రేకం లేదు.

కొరత గుర్తించినా పట్టించుకోలేదు అహోబల రావు. సునంద బెడ్ రూమ్ వైపు ఉరికింది.

పది నిమిషాల తరువాత ఇద్దరూ షాపింగ్‌కని బయలుదేరారు. అందుకనే అహోబలరావు పర్మిషన్ తీసుకుని ఆఫీసు నుండి నాల్గింటికే ఇంటికి వచ్చేశాడు.

* * *

హేమంతకుమార్‌కి నచ్చే లిల్లీ బొక్కేని ఆ అమ్మాయి అప్పుడే కొంటోంది.

''నాకూ ఒక లిల్లీ ఫ్లవర్స్ బొక్కే కావాలి'' ఫ్లోరిస్టుని అడిగాడు.

''సారీ! అదే చివరిది. రోస్ పూల బొక్కే తీసుకోండి బావుంటుంది''

''ఎక్స్‌క్యూజ్ మీ మేడమ్. నాకు మీరు తీసుకున్న బొక్కే కావాలి. నా లవర్‌కి లిల్లీస్ అంటే ఎంతో ఇష్టం''

''క్షమించండి ఎంతో ఇష్టంగా కొనుక్కున్నానీ బొక్కేని, నాక్కావాలి''

డబ్బులిచ్చేసి ఆమె అవతలికి నడిచింది. హేమంత్ కుమార్ గులాబి పూల బొక్కే తీసుకుని ఆమెను అనుసరించాడు. అవతల రోడ్డు జనంతో కిటకిట లాడుతోంది. ఆమె తన బొక్కేని ఎంతో నాజూగ్గా పట్టుకుని జనం మధ్య నేర్పుగా నిడిచి వెళుతోంది.

ఆమెను సమీపించి ఆమె బొక్కేని లాగి క్రింద పడేసి కాలితో తొక్కాడు. ఎంతో ఇష్టంగా ఆడుకుంటున్న చిన్న పిల్ల చేతిలో నుండి ఆట బొమ్మని గుంజి పారేస్తే అది ఏడ్చే ముందు చూసినట్లు షాక్‌తో చూసిందామె.

ఎంతో కావ్‌గా చెప్పాడు ఆమెతో—

"నాకు నచ్చేది ఏదైనా అది నాకే దక్కాలి. మరొకరు అనుభవించడాన్ని అనుమతించను. నీవు నాకు నచ్చినందుకు సంతోషించు"

గులాబీ పూల బొక్కేతో జనంలోకలిసిపోయాడు.

"యూ రెచ్చడ్ ఫెలో!" ఏడ్పు కోపంగా మారిన చిన్న పిల్లలా అరిచింది. అతడికి వినిపించి ఉండదు.

* * *

అహోబలరావు, సునంద—ఓ టెక్స్‌టైల్ షాపులో నుండి అవతలికి వచ్చారిద్దరూ. ఆ సమయంలో హేమంత్ కుమార్ అక్కడికి వస్తాడని సునంద ఏ మాత్రం ఊహించలేదు.

"గుడీవినింగ్ మిస్టర్ అహోబల రావ్. మీ పెళ్ళికి ఫ్లూతో లేనందు వల్ల రాలేకపోయాను. మై హార్టీ కాంగ్రాట్యులేషన్స్"

బొక్కేని అతడి చేతిలో ఉంచి మందహాసం చేశాడు హేమంత్ కుమార్ సునందకు అడుగందని అగాధంలోకి అనిరుద్ధమైన ప్రయాణం చేస్తున్నట్లుంది.

"మిమ్మల్ని ఇంతకు ముందు చూసినట్లు లేదే!" తన అజ్ఞానానికి ఎంతో నొచ్చుకుంటున్నట్లు చెప్పాడు అహోబలరావు.



హేమంత్ ఏమీ మాట్లాకుండా సునంద వైపు చూశాడు. ఆమెను మాట్లాడమన్నట్లు. చూపుని నేలమీద దొర్లిస్తూ చెప్పింది—

"నాతో పాటు కాలేజీలో చదివాడు. హేమంత్ కుమారని..."

"నైస్ మీటింగ్ యూ! మేము కలుస్తామని ముందే ఎలా అనుకున్నారు? చేతిలో బొక్కే సిద్ధంగా ఉందే?"

"మీరు బట్టల షాపులోకి వెళ్ళడం చూశాను. ఆడాళ్ళతో బట్టల షాపుకి వెళితే ఆలస్యం అవుతుందని తెలుసు. అందుకే నిదానంగా మంచి బొక్కే సెలక్ట్ చేసుకుని వస్తున్నాను"

మగవాళ్ళిద్దరూ జోక్‌ని పంచుకున్నారు.

"నేను ట్యుటోరియల్ కాలేజీకి వెళ్ళాలి. అయిదున్నర నుండి క్లాసులు మొదలవుతాయి. ఓ రోజు ఇంటికి రండి. నిదానంగా మాట్లాడుకోవచ్చు" సభ్యత లోపించకుండా చెప్పాడు రావ్.

"ఏం కోర్సు చదువుతున్నారు మీరు?"

"చదువుకోవడం లేదు టీచర్‌గా పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాను... అదేమిటి మీ చేతులో?"

"స్టిలెటో అంటారు దీన్ని. కత్తులు సేకరించడం నాకు హాబీ. ఇప్పుడే కొన్నాను"

చేతితో బ్లేడును పట్టుకుని పిడిని అహోబలరావు కిచ్చాడు. సూదిలాగుంది ఆ కత్తి యొక్క బ్లేడు. స్క్రూడ్రైవరంత పొడుగుంది.

"ఆరంగుళాల కన్నా ఎక్కువుంటే కత్తికి లైసెన్స్ తీసుకోవాలి కదూ?" కత్తిని తిరిగిస్తూ అడిగాడు రావ్.

'అవును. నా దగ్గర లైసెన్స్ ఉంది" బ్లేడును వేళ్ళతో పట్టుకుని జాగ్రత్తగా తీసుకున్నాడు హేమంత్. వాళ్ళిద్దరూ వెళ్ళిపోయాక కత్తి పిడికి హేండ్ కర్చీఫ్ చుట్టాడు.

* * *

రాత్రి పదయింది. వేరియబుల్ కండెన్సర్ తిప్పుతూ రేడియోని ట్యూన్ చేస్తున్నాడు రావ్. టేబుల్ లైటు వెల్తురులో ఉత్సుకత కలిపిన ఏకాగ్రతని అతడి ముఖం సంతరించుకుంది. హేమ్ అమెచ్యూర్ రేడియో క్లబ్బులో సభ్యుడతడు. హేమ్ సభ్యులకొక సౌకర్యం ఉంది. రేడియోతరంగాల్ని రిసీవ్ చేయడంతో పాటు వాళ్ళు ప్రసారం కూడా చేసుకోవచ్చు. ఆ హోదా రేడియోని వాడే సగటు ప్రజలకు లేదు. ప్రభుత్వం పర్యవేక్షణ లేకుండా రేడియో తరంగాలని ప్రసారం చేయడం నేరమవుతుంది. హేమ్ సభ్యులకని ఒక ఫ్రీక్వెన్సీ రేంజ్ కేటాయించబడి ఉంది. ప్రసారం చేయడమో, రిసీవ్ చేసుకోవడమో ఈ రేంజ్‌లోనే జరుపుకుంటారు. వీళ్ళ ప్రసారాలు మనం వాడే రేడియోలో వినిపించదు.

హేమ్ ఫ్రీక్వెన్సీలో నౌకల మధ్య నౌకలకీ నౌకాశయంలో కంట్రోల్ రూమ్‌కీ మధ్య జరిగే సంభాషణ వినిపిస్తుంది. చాలా ముచ్చటైన హాబీ ఇది.

రేడియోని ట్యూన్ చేస్తూ అకస్మాత్తుగా ఆగాడు రావ్. ఎవరో ఇద్దరు హేమ్ సభ్యుల సంభాషణ వినవస్తోంది.

"నిరంజన్ రెస్పాండింగ్, సిగ్నల్ క్వయిట్ క్లియర్"

"నిజరంజన్ నీవో పని చేయాలి"

"ఏమిటి?"

"హత్య!"

"ఎవరిని?"

వింటూన్న రావు కుర్చీలో తుళ్ళిపడ్డాడు.

"దేవరాజు అనే వ్యక్తిని చంపాలి"

"ఎక్కడ? ఎలా?"

"టీనగర్ రంగనాథన్ స్ట్రీట్‌లో సరవణా స్టోర్స్ తెలుసా?

"స్టెయిన్‌లెస్ స్టీలు సామాన్లు అమ్మే షాపు. తెలుసు"

"పెద్ద షాపది. సాయంత్రం ఆరు గంటలకి గిఫ్టు ఆర్టికల్ కొనడానికి అక్కడికి వస్తాడు దేవరాజు. ఆ సమయంలో అక్కడ నిలబడేందుకు చోటుండదు. అంత రష్‌లో నీవు హత్య చేయాలి...

"అసంభవం! వీలయ్యే పని ఉంటే చెప్పు"

"కష్టం అసలే ఉండదు. స్టిలెటో తీసుకెళ్ళు. అందరూ ఎవరి గొడవలో వాళ్ళుంటారు. వెనుక నుండి నోరు మూసి గుండెలోకి దింపేయి. స్టిలెటో వాడతావు గనుక రక్తం ఎక్కువ స్రవించకుండానే మనిషి చనిపోతాడు. శవం క్రింద పడేందుకు చోటుండదు గనుక ఎవరైనా గుర్తించినంత వరకు నిలబడే ఉంటుంది. హత్య జరిగే సమయంలో నీ చుట్టూ ఉన్న వ్యక్తుల గమనాన్ని మళ్ళించడానికి మనవాళ్ళుంటారు హత్య చేసిన వెంటనే జారుకో"

"దేవరాజుని నేను చూసింది లేదే"

"ఇద్దరు చొక్కా మీదికి ఎర్రబార్డర్ వేసిన కండువాతో ఒక వ్యక్తి నిన్ను కలుస్తాడు. మనవాడేలే. అతడు నీకు దేవరాజుని చూపిస్తాడు"

"అయితే సరే"

"సమయం గుర్తుంచుకో. సరీగ్గా 6.05కి దేవ

వేదాంతం మనోహరాచారి.

రాజుని పొడిచేయి. ఆరుగంటలకే అక్కడి వస్తాడు. తప్పించుకోడానికి రెండు నిమిషాలు. 6.07కి ఖద్దరు చొక్కా వ్యక్తి 'హత్య!' అని అరుస్తాడు. అప్పటికి నీవు చాలా దూరం వెళ్ళిపోయి ఉండాలి. ఇన్‌స్ట్రక్షన్స్ ఏదీ మరిచి పోవద్దు. మెసేజ్ కంప్లీటెడ్. ఓవర్''

చిటపట శబ్దంతో సహా ట్రాన్స్‌మిషన్ మౌన మైంది. ఎప్పుడో పోగుట్టుకున్న వస్తువొకటి రోటలో దొరికి ఆ వార్తను వెంటనే ఎవరితోనూ పంచుకోలేక సతమతమవు తాయిడే పరిస్థితిలో ఉన్నాడు. రావు వ ళ్ళంతా చెమట పట్టి శ్వాసకు ఊపిరితిత్తులు చాలడం లేదు. సునంద ప్రశాంతంగా నిదుర పోతోంది.

''సునందికి తెలిస్తే భయపడుతుంది. చెప్పొద్దు ఎవ రు వీళ్ళు? నిజంగా హేమ్ సభ్యులేనా? హేమ్ సభ్యులు ప్రపంచమంతటా ఉన్నారు. కనుక్కోవడం కష్టం. లైసెన్స్ లేకుండా కొందరు రేడియో ప్రసారం చేస్తూ ఉంటారు. వీళ్ళు హేమ్ వాళ్ళు కాకపోవచ్చు కూడా. రేపు సాయంత్రం ఒక నిండు ప్రాణాన్ని అకాల మరణానికి గురి చేయబోతున్న ఈ ఆగంతుకు లెవ రు?'

అహోబలరావుని నిద్ర ఏడిపించింది రాత్రంతా.

* * *

ఆఫీసులో పనిమీద మనస్సు లగ్నం కానప్పుడు, లంచ్ టైములో టిఫిన్ బాక్సుని ఖాళీ చేయలేనప్పుడు, ఎవరితోనూ సరిగ్గా మాట్లాడలేనప్పుడు— ఆ రేడియో సంభాషణ అతడి చెవుల్లో అరిగిపోయిన రికార్డులా ఎడ తెరిపి లేకుండా వినిపిస్తూనే ఉంది. తను ఎలా రియాక్ట్ అవాలో అర్థం కాలేదతడికి. ఎవరికీ చెప్పలేదు కూడా. సంఘం పేరిట కన్‌ఫ్యూజన్‌ని అధికం చేస్తారని తెలుసు. పైగా అపనమ్మకంతో అపహాస్యం చేసే అవ కాశం ఉంది. అతడి రేడియో పిచ్చి ఆఫీసులో వాళ్ళందరికీ తెలిసిందే.

ఎవరా దేవరాజు? అతడి మీద వీళ్ళకు ఎందుకింత కసి? ఇప్పుడతను ఎక్కడున్నాడు? ఈ క్షణం ఏం చేస్తుంటాడు? దేవరాజుని హెచ్చరించడం ఎలా? నిన్న రాత్రి ఆ సంభాషణలను ఎంత మంది హేమ్ సభ్యులు

> **అందుకని**
>
> ''ఇంతకు ముందే కదరా డబ్బులిచ్చింది అప్పుడే డబ్బులు అడుగుతున్నావేంటి?'' పానకంలో పుడకలా వచ్చిన కొడుకును చూసి అన్నాడు తండ్రి.
>
> ''మళ్ళీ నీవు పనిమనిషితో మాట్లాడుతున్నావుకదా'' అందుకని అన్నాడు కొడుకు.
>
> షేక్ సల్మా, గుంటుపల్లి

విని ఉంటారు? వారిలో ఎంతమంది సీరియస్‌గా తీసుకున్నారు! సమాధానాలు ఆలోచించడానికి తీరికే లేని ప్రశ్నలు. పరిపరి విధాల ఆలోచనలకి పాపం రావు దొరికిపోయాడు!

చివరికి సరవణా స్టోర్స్ వెళ్ళాలని నిశ్చయించు కున్నాడు. ఆఫీసు నుండి చక్కగా అక్కడికి వెళ్ళాడు. సరవణా స్టోర్స్ పీక్ అవర్ రష్‌తో సందడిగా ఉంది. కస్టమర్లందరికీ టోకెన్లు ఇస్తున్నారు. తను కొనడానికి రాలేదు గనుక టోకెన్ తీసుకోకుండా లోపలికివెళ్ళాడు అహోబలరావు. పది మందికి పైగా ఖద్దర్ చొక్కా మీదకి ఎర్ర బార్డర్ వేసిన ఖండువాతో కనిపించారు.

సమయం: 6.00

* * *

బజర్ మోగింది

ఏదో వారపత్రికలో సీరియల్‌గా వస్తున్న నవల చదువుతోంది సునంద.

'ఆయన ట్యుటోరియల్‌కి వెళ్ళలేదా? వచ్చింది ఎవరు?' అనుకుంటూ తలుపు తెరిచింది.

తోసుకుంటూ లోపలికి వచ్చాడు హేమంత్. అతడి రెండు చేతులకి గ్లవ్స్ ఉన్నాయి. కుడి చేతిలో స్టిలెటో మెరుస్తోంది. సూదిలాటి కత్తిని ఆమె గుండెకి సమీపంలో పెట్టాడు. పెద్దదైన శ్వాసతో ఛాతి పైకెగసి స్టిలెటో చివరిని ముద్దాడి రక్తపు గాటుని తీసుకుంది. సునంద భయంతో శిలాప్రతిమైంది.

''బెడ్‌రూమ్ ఎటు?''

ఆమెను బెడ్ రూమ్‌లోపలికి తీసుకువెళ్ళాడు.

''పక్క మీద పడుకో''

''హేమంత్ ప్లీజ్....''

''ఇది బేరమాడే సమయం కాదు డార్లింగ్! ఎప్పుడైతే నీవు నన్ను కాదని పెళ్ళి చేసుకున్నావో ఆ క్షణం నుండి బేరమాడే యోగ్యతను కోల్పోయావు. నిన్ను ఏం చేయాలన్నది ఇప్పుడు పూర్తిగా నా నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. పడుకో''

''ఇర్రేషనల్‌గా ప్రవర్తించకు. నన్ను ఏదైనా చేసి తప్పించుకోలేవు. మా వారు ఊరుకోరు''

నోటి చివర్లు వంకర చేసి వక్రంగా, కాన్‌ఫిడెంట్‌గా నవ్వాడు.

''కాలేజీ రోజుల్లో నీతో సరసమాడిన రొమాంటిక్ ఫూల్‌నని అనుకుంటున్నావేమో. నా తెలివిని తక్కువ అంచనా వేయకు డియర్! తెలివి మాటలా ఉంచితే ఇప్పటికీ నేను రొమాంటిక్‌గా ప్రవర్తించ గలను''

మరింత వక్రంగా నవ్వాడు. ఆత్మ సంతుష్టి అధి కంగా కనిపించింది ఆ నవ్వులో.

ఆమె పక్కమీద పడుకుని ఉంది. భయానికీ ఏడ్పుకీ మధ్య వణుకుతోంది.

''నీ తరువాత నీ లక్షాధికారి తండ్రి ఆస్తి ఎవరికి పోతుంది?''

సునంద భయంతో నిమగ్నమై ఉంది.

''మీ వారి పేరుకి మారుతుంది కదూ?''

స్టిలెటోని పిడి వరకూ సునంద గుండెలోకి దిం పాడు. ఆమెకు అరిచే అవకాశం కూడా దొరకలేదు. నోరు తెరిచి కళ్ళను భయంతో, షాక్‌తో చక్రాల్లా చేసి కప్పువంక చూస్తోంది. తెరిచి ఉన్న ఆ కళ్ళలో చూపు లేదు. ప్రాణం కూడా లేదు.

సమయం 6.05


తప్పించుకోవడానికి రెండు నిమిషాలు!

స్టిలెటోని ఆమె గుండెలో అలాగే ఉంచి అవతలికి నడిచాడు హేమంత్‌కుమార్. రోడ్డు మీదికి వచ్చాక గ్లవ్స్ తీసేశాడు.

* * *

తను విన్న సంభాషణ 'హోక్స్' అని తెలిసి పోయింది అహోబలరావుకి ఎంతో రిలీఫ్‌గా ఉంది. అసలు హత్య జరగకపోయినా ఒక నిండు ప్రాణాన్ని కాపాడినంత సంతృప్తి. ఎలాగైనా హత్యను నిరోధిం చాలని నిర్ణయించడానికి సహకరించిన అతడిమానవత ఈ సంతృప్తి కారణమా?

ఉస్మాన్ రోడ్ మీదికొచ్చి 'అర్చనా స్వీట్స్'లో సునందకి ప్రీతికరమైన పాంకోవ కొన్నాడు. బస్ టికెట్లులా షాపుల్లో ఇచ్చే బిల్లుని వెంటనే చించిపారేసే అలవాటు కలవాడు అహోబలరావు.



పక్కనే ఒక కిక్కిరిసిన హోటల్లో కాఫీ సిప్ చేశాడు.

అక్కడ్నుంచి వాణీ మహల్ వరకూ నడిచాడు. సాయంత్రం సమయాల్లో పాండీ బజార్ షాపుల షోకేస్ ప్రదర్శనలను చూస్తూ నడవడం అతడికెంతో ఇష్టం షోకేసుల్లో 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' స్త్రీలను చూస్తుంటే సునంద జ్ఞాపకం వచ్చింది.

'సునంద ఇప్పుడు ఏం చేస్తూ ఉంటుంది?' మనోఫలకం మీద ఆమె ఉదయం వేసుకున్న జార్జెట్ చీరలో కనిపించింది. వాచీ చూసుకున్నాడు. 7.35. ఇంటివైపు వేగంగా నడిచాడు.

ఒక ఫర్లాంగ్ ముందే పోలీసులు అతడిని పట్టుకున్నారు. కానిస్టేబుల్ ఒకతను రావు చేతిలో స్వీట్స్ పాకెట్ తీసుకున్నాడు. పోలీస్ స్టేషన్‌లోకి అతడు వెళ్ళే సమయానికి స్వీట్స్ ప్యాకెట్ మాయమైంది.

"మీ భార్యను హత్య చేసినందుకు మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం" నిబ్బరంగా చెప్పాడు ఎస్.ఐ.

అలవికుడు ట్రాఫిక్ యాక్సిడెంట్ వార్తని తీసుకున్నట్లు సునంద మరణవార్తను తబ్బిబ్బుగా తీసుకున్నాడు.

"ఓ గాడ్! సునంద చనిపోయిందా? హూ ఈజ్ దట్ బాస్టర్డ్!"

"యూ ఆర్ దట్ బాస్టర్డ్! ఈ రోజు మీరు ట్యుటోరియల్ కాలేజీకి ఎందుకు వెళ్ళలేదు?"

**బాధ**

"పెళ్ళాన్ని సినిమాకి తీసుకెళ్ళాలనే ఉండదు. ఒక సరసమా, సరదానా....?" దెప్పి పొడుస్తూ అంది భార్య భర్తతో.

"నిన్ను సినిమాకి తీసుకెళతానంటే ఆ రెండు అక్కడ అడుగుతావనేగా నా బాధంతా" తక్కున చెప్పాడు భర్త.

ఎస్.రజియా సుల్తానా, విజయవాడ

"ఓ హత్యని ఆపడానికని రంగనాథన్ స్ట్రీట్‌కు వెళ్ళాను రేడియోలో...."

"మిస్టర్ రావ్! మీ కాకమ్మ కథలను కోర్టులో చెప్పండి స్టిలెటో పిడిమీద మీ వేలు ముద్రలున్నాయి. అసలు స్టిలెటో ఉంచుకోవడానికే లైసెన్స్ వుండాలి. మీ దగ్గర ఉందా?"

"లేదు..."

"అన్నిటి కన్నా ముఖ్యంగా మోటివ్. మీ భార్య తరువాత ఆస్తంతా మీకు వస్తుంది. హత్యకు ఉసికొల్పిన మోటివ్ అదే"

"ఎక్కడో పొరబాటు జరిగింది...."

"సాయంత్రం ఆరు నుండి ఏడున్నర వరకూ ఎక్కడ ఉన్నారు? ఎలిబీ ఉందా?"

'ఏడ్చే సమయం కాదిది ఆలోచించాలి. సరవణా స్టోర్స్‌లో టోకెన్ తీసుకోలేదు. 'అర్చనా'లో ఇచ్చిన బిల్లు పారేశాను. నా తలరాత! వచ్చేప్పుడు స్నేహితుడొక్కడు కనిపించలేదు. ఏమిటీ స్టిలెటో విశేషం? పదే పదే ఆ పదం వింటున్నాడు....'

విషాదం ఆత్మకనికరం కలిసి అతడిని ఆలోచించకుండా చేశాయి.

"కోర్టులో నిరూపించేంతటి పటిష్టమైన ఎలిబీ లేదు. నిజమే"

"బెడ్ రూమ్లో పక్క కొంచెం కూడా చెక్కు చెదరలేదు. నో సైన్స్ ఆఫ్ స్ట్రగుల్. మీ భార్య చివరి క్షణం వరకూ మీ ఉద్దేశ్యాన్ని ఊహించి ఉండదు పాపం!"

సునందని ఎంతో ప్రేమించాడు తను. ఎప్పటికీ ప్రేమిస్తూ ఉంటాడు. కోర్టు నమ్ముతుందా?

ఇన్‌స్పెక్టర్ స్టేషన్‌లోపలికి వస్తూ—

"మిస్టర్ రావ్! లూప్ హోల్స్ లేని కేసులో ఇరుక్కుపోయారు. నో హోప్! లీగల్ హెల్ప్ కావలిస్తే లాయర్‌ని పిలిపించుకోండి. యుకెన్ యూస్ ది టెలిఫోన్!"





విడుదలైంది చదివిన వాళ్ళంతా చెబుతున్నది ఒకటే మాట

సూపర్ హిట్
సూపర్ హిట్
సూపర్ హిట్
సూపర్ హిట్
సూపర్ హిట్

ఓ అంతర్జాతీయ నేరస్తుడి కథకి అక్షరశిల్పి రూపకల్పన

కొమ్మనాపల్లి గణపతిరావు

శిలాశాసనం

వెల: రూ.30

మధుప్రియ పబ్లికేషన్స్ మాచవరం, విజయవాడ—4